మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళను సన్మానిస్తున్న గీతానగర్, విద్యానగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు

ఆత్మీయ సత్కారం

సిరిసిల్ల టౌన్, జనవరి 26 : మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి దంపతులకు పట్టణంలోని గీతానగర్, విద్యానగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, తమ రాజకీయ అభివృద్ధిలో గీతానగర్, విద్యానగర్ అభివృద్ధి కమిటీ సభ్యుల సహకారం చిరకాలం గుర్తుండిపోతుందని కొనియాడారు. తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో సిరిసిల్ల మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపామన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించడంలో భాగస్వాములైన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దూస భూమయ్య, మామిడాల కృష్ణ, సామల దేవదాస్, బొల్లి రామ్మోహన్, వడ్డేపల్లి రమేశ్, పబ్బ తిరుపతిరెడ్డి, అడ్డగట్ల మురళి, గాజుల బాలయ్య, మ్యాన రవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నేతకు మాజీ జడ్పీటీసీ పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ జడ్పీటీసీ అంతయ్య

సిరిసిల్ల రూరల్, జనవరి 26 : తంగళ్లపల్లి మండలంలోని నర్సింహులపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత మంద కనకరాజు గౌడ్‌ను మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య పరామర్శించారు. ఇటీవల కనకరాజు గౌడ్ తండ్రి పరుషరాములు గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, ఆదివారం కనకరాజును పరామర్శించారు. అదే విధంగా తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన తుమ్మ అంజయ్య అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పలువురు నేతలు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్ : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట : జెండా ఆవిష్కరణ చేస్తున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

చందుర్తి : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ : జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, పోలీస్ అధికారులు

మువ్వన్నెల జెండా రెపరెపలు

- అంబరాన్నంటిన రిపబ్లిక్ డే వేడుకలు
- కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్
- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

కలెక్టరేట్, జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తన క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్ అందజేసి అభినందించారు.

సిరిసిల్ల టౌన్, జనవరి 26 : జిల్లా కేంద్రంలో ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని రాజకీయపార్టీలు, కుల, కార్మిక, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన జాతీయజెండాను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ఆవిష్కరించారు. తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గంభీరావుపేట, జనవరి 26: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, ఎస్ఐ శ్రీకాంత్, ఎంపీడీఓ రాజేందర్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, తాసీల్దారు భూపతి, ఈఓ లక్ష్మణ్, ఆయా పాఠశాలలో హెచ్ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఇల్లంతకుంట రూరల్, జనవరి 26 : మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫరూక్, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకాధికారి రామకృష్ణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్ గౌడ్, ఏఎంసీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య, వివిధ

తెలంగాణ చౌక్‌లో..

రాజకీయ పార్టీల కార్యాలయాలు, పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, కుల సంఘ భవనాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యార్థులు మండల కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, జనవరి 26 : మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణతంత్ర దినోత్సవాన్ని అధికారులు, నాయకులు, పోలీసులు ఘనంగా జరిపారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్తయ్య, ఎంఆర్‌వో ఆఫీసులు తహసీల్దారు రాంచందర్, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ వర్సకృష్ణహరి జండాను ఆవిష్కరించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాల్లో అన్ని మండలాల్లో ఊరూ, వాడ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా కేంద్రాలతో పాటు అన్ని మండలాల్లో ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, దవాఖానలు, ప్రైవేట్ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండాలను అధికారులు, నాయకులు ఎగురవేశారు.

ముస్తాబాద్, జనవరి 26 : మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. సెస్ కార్యాలయలంలో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సహకార సంఘాల్లో తన్నీరు బాపురావు, రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భీరయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గణేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీలో చెర్ పర్సన్ రాణి, రైతు వేదికలో వ్యవసాయ అధికారి అనూష, ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం, పశు వైద్యాశాలలో వైద్యాధికారులు, వివిధ సం ఘాల్లో ఆయా సంఘాల అధ్యక్షుడు జెండా ఎగురవేశారు.

వేములవాడ, జనవరి 26 : వేములవాడ కోర్టు ఆవరణలో సబ్ కోర్టు న్యాయమూర్తి లక్ష్మణాచారి జెండాను ఆవిష్కరించారు. ఇక రాజన్న ఆలయంలో ఈవో వినోద్‌రెడ్డి, వేములవాడ డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, పట్టణ పోలీస్‌స్టేషన్లో సీఐ వీరప్రసాద్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అన్వేష్, వేములవాడ ఏరియా దవాఖానలో సూపరింటెండెంట్ పెంచలయ్య, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాజిరెడ్డి, పాత ఆంధ్రాబ్యాంక్ ముందు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు

సిరిసిల్ల టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

మాధవి, వైస్ చైర్మన్ మహేశ్, అధికారులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, జనవరి 26 : మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో మల్లోత్తా, రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్, రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో సుజాత, వేములవాడ సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్

వేములవాడ : కోర్టు ఆవరణలో ..

ఏనుగు తిరుపతిరెడ్డి, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈవో బన్నాజీ, అలాగే అగ్రహారం డీగ్రీ కళశాలలో ప్రిన్సిపాల్ శంకర్, ఆర్టీసీ డిపోలో మేనేజర్ శ్రీనివాస్, వేములవాడ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ ఆవరణలో అధ్యక్షుడు లక్ష్మణ్ అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.

వీర్నపల్లి, జనవరి 26 : తహసీల్ కార్యాలయంలో ఎమ్మార్వో మారుతిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అబ్దుల్ వజిద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎల్లాగౌడ్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో జయ, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, పాఠశాలలో హెచ్ఎంలు జెండాను ఆవిష్కరించారు.

తెలంగాణ చౌక్, జనవరి 26: జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు పాల్గొని సమరయోదులను వారి గొప్పతనాన్ని స్మరించుకున్నారు.

చందుర్తి, జనవరి 26 : మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజీవ్ క్ వద్ద ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. అలాగే బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్. శ్రీనివాస్, మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం రజిత, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దుర్గరాజు, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కోనరావుపేట, జనవరి 26 : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు వైద్యాధికారి వేణు మాధవ్, సెస్ కార్యాలయం ఎదుట సెస్ ఏఈ దివ్య, నిజామాబాద్ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య జెండాను అవిష్కరించారు. అలాగే పాఠశాల విద్యార్థులు సమర యోధుల వేషదారణలో ఆకట్టుకున్నారు.

ముస్తాబాద్ : చిన్నారుల విన్యాసాలు

వేములవాడ రూరల్ : తహసీల్దార్ కార్యాలయంలో

ఇల్లంతకుంట రూరల్‌లో..

కోనరావుపేట: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్

రుద్రంగిలో సెస్ కార్యాలయం ఆవరణలో

అర్హులందరికీ పథకాలు అందజేస్తాం : ప్రభుత్వ విప్

శాభాష్‌పల్లిలో లబ్ధిదారులకు పథకాలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, జనవరి 26 : అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం శభాష్‌పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై లబ్ధిదారులకు అందజేశారు. నాలుగు సంక్షేమ పథకాల పంపిణీని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీలో మల్లోత్తా, తహసీల్దార్ మహేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ అనారోగ్యంతో మృతి

బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

వేములవాడ, జనవరి 26(బోయినపల్లి) : బోయినపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మానాల వెంకటమ్మ (50) ఆనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి ఆదివారం ఐసీడీఎస్ శాఖ తరపున నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ శాఖ తరపున బాధిత కుటుంబానికి రూ. 20 వేల చెక్కు ఇవ్వడం జరిగిందన్నారు. 26 ఏండ్లుగా కలిసి పనిచేసున్నందున అంగన్‌వాడీ టీచర్లు కూడా మరో ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు బొమ్మ పద్మ, వజ్రమ్మ, వసంత పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం

సిరిసిల్ల టౌన్, జనవరి 26: సిరిసిల్ల పట్టణంలోని సాయినగర్‌లో ప్రమాదవశాత్తు పూరిగుడిసెలు దగ్ధమయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక సాయినగర్‌లో చత్తీస్‌గఢ్‌కు చెందిన వలస కుటుంబాలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. రోజు మాదిరిగానే వారు ఆదివారం పనికి వెళ్లిన సమయంలో గుడిసెలకు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు అక్కడికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. 14 కుటుంబాలకు చెందిన గుడిసెలు, సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇన్‌చార్జి ఆర్డీవో రాధాబాయి, తహసీల్దార్ ఉమారాణి, పట్టణ సీఐ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ లావణ్య సంఘటనా స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వలస కార్మికుల కుటుంబాలతో మాట్లాడి వివరాలు తీసుకుని తక్షణ సహాయం అందజేశారు. రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో రెండు క్వింటాళ్ల బియ్యం అందజేశారు. ఇక్కడ ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిమల్ల హన్మాండ్లు ఉన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న అధికారులు

క్రీడలతో మానసికోల్లాసం

వీర్నపల్లి, జనవరి26: క్రీడాలతోనే మానసికోల్లాసం కలుగుతుందని సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మారుమూల ప్రాంత క్రీడాకారులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవలన్నారు. ఆనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అదే విధంగా శాంతినగర్‌లో కబడ్డీ జాతీయ క్రీడాకారిణి గైశెట్టి పావనిని గ్రామస్తులు సన్మానించారు. ఇక్కడ బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, ఎస్ఐ ఎల్లాగౌడ్, మాజీ సర్పంచ్ పాటి దినకర్, మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపును అడ్డుకున్న కార్మిక సంఘాల నేతలు

మెడికల్ క్యాంపును అడ్డుకుంటున్న కార్మిక సంఘ నేతలు

వీర్నపల్లి, జనవరి 26 : భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును కార్మిక సంఘాల నాయకులు అదివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్‌బోర్డులో ఉన్న నిధులు ఉచిత హెల్త్ క్యాంపుల పేరిట ఖాళీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. వెల్ఫేర్ బోర్డు నుంచి ఒక్కో కార్మికుని పేరిట రూ.3500 హెల్త్ సెంటర్ సిబ్బంది తీసుకుంటున్నారని ఆరోపించారు. తూతూమంత్రంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు అరుణ్‌కుమార్, సీఐటీయూ నాయకులు రాజేశం, నర్సయ్య, నరేందర్, రాజెల్లయ్య, తదితరులు ఉన్నారు.

దొంగతనాలు అరికట్టేందుకు చర్యలు : సీఐ

రుద్రంగిలో దొంగతనం జరిగిన సంఘటన స్థలంలో వివరాలు తెలుసుకుంటున్న సీఐ

రుద్రంగి, జనవరి 26 : గ్రామాల్లో దొంగతనాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో దొంగతనం జరిగిందని, ముదిరాజ్ సంఘం సభ్యులు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని అదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో శనివారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి చొరబడి సూమారు 8 వేల నగదును ఆభరణాలను చోరీ చేశారని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారన్నారు. గ్రామాల్లో దొంగతనాలు, నేరాలు అరికట్టేందుకు నిరంతర గస్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కన్నిరాం, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

వార సంతను పోతుగల్‌కు మార్చొద్దు

తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్, జనవరి 26: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వార సంతను పోతుగల్ రోడ్డుకు మార్చవద్దని బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ సురేశ్‌కు వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఒక వైపు ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న వార సంత సక్సెస్ ఫుల్‌గా నడుస్తుందని దీనిని మార్చుతూ పోతుగల్ రోడ్డుకు మార్చడంతో ప్రజలకు అసౌకర్యంతో పాటు ఇబ్బందులు ఏర్పాడుతాయని సంత నిర్వహణ యాథావిధిగా నిర్వహించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహ్మరెడ్డి, సర్వర్‌పాషా, తాళ్ల రాజు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, మాజీ సర్పంచులు గాండ్ల సుమతి, నల్ల నర్సయ్య, చెవుల మల్లేశ్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శీలం జానాబాయి, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తుల అంజయ్య, శ్రీనివాస్, నవాజ్, నర్సింలు పాల్గొన్నారు.

గోరుముద్దకు సాయం..

ఎల్లారెడ్డిపేట, జనవరి 26: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించే గోరుముద్దకు నాయకులు సాయం అందించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు అదనపు సమయం స్టడీ అవర్‌లో గడిపేందుకు అల్పాహారం ఇస్తున్నందున వారికి పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఎస్ఎంసీ చైర్మన్ లత చెరో రూ.5 వేలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండె శ్రీనివాస్ 3వేలు, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి రూ.2వేలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు మనోహర్ చారి, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

బాధిత కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక చేయూత

గంభీరావుపేట, జనవరి 26: మండల కేంద్రంలోని సుభాష్ నగర్‌కు చెందిన గొట్టి ముక్కుల కిషన్ బాధిత కుటుంబానికి 2007 పదో తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తోటి మిత్రుడు కిషన్ బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించి, తమ వంతుగా రూ.60 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ అధ్యక్షుడు శ్రీశైలం, మనోజ్, సోయబ్, కృష్ణ కాంత్, ప్రసాద్‌రావు, విక్రమ్‌గాంధీ, సంజీవ్, రాజు, రమేశ్, సతీష్‌రెడ్డి, రవి, బాబు, సాయికుమార్ ఉన్నారు.

ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం

ముస్తాబాద్, జనవరి 26: వైశ్యాల ఐక్యతతోనే సమస్యలకు పరిస్కారం ఉంటుందని వ్యాపార, వాణిజ్య రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదుగుతామని మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం సమావేశ మందిరంలో ఆదివారం మండల స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించిన ఆనంతరం మండల నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక వచ్చె నెల 2న నిర్వహించుటకు సమావేశం ఏక గ్రీవంగా తీర్మాంచినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఎన్నిక రోజు సభ్యులందరు తప్పని సరిగా హజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189